# విశ్వాస వాక్కు

## The Word of Faith

**పాఠ్యోద్దేశము:** ప్రకటింపబడిన వాక్యము మరియు అది ఉత్పత్తి చేయగల విశ్వాసము మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేయుట.

**లేఖనము :** రోమా 10:1-13.

## ఉపోద్ఘాతము

4వ భాగమునందున్న ఉపోద్ఘాతములో తొమ్మిదవ మరియు పదియవ అధ్యాయముల సంక్షిప్త వర్ణనను తిరిగి పరిశీలించుము. రోమా క్రైస్తవులకు పౌలు వ్రాసిన ఈ పత్రికనందలి రెండవ భాగంలో మూడు అధ్యాయములంతయు ఇశ్రాయేలుతో సంబంధాన్ని కలిగియున్నవి. సులువుగా ఉండునట్లు అధ్యాయాలు మరియు వచనాలు మానవుని ద్వారా విభాగింపబడ్డాయని ఎల్లప్పుడు మన మనస్సు నందుంచుకోవాలి. వచనాల విభజనలు పరిశుద్ధాత్మచేత ప్రేరేపింపబడినవి కావు. అధ్యాయాల విభజన అనేది ముందుకు తీసుకెళ్తున్న అంశంలో గ్రంథకర్త ఉద్దేశాన్ని తెలుసుకోకుండా మనల్ని కలవరపెట్టకూడదు.

సాధారణ జన్మనుబట్టి పౌలు యొక్క కుటుంబ రక్షణను గూర్చి అతడు శ్రద్ధ కలిగియున్నట్లుగా ఈ మూడు అధ్యాయములు తప్పక చదువబడాలి; అయిననూ, అదే సమయంలో రక్షింపబడిన వారి గుర్తింపును అతడు స్పష్టంగా స్థాపిస్తాడు. ఈ విశాల సంభాషణ యూదా మరియు అన్యుని కొరకు అబ్రాహాముతో ఉన్న దేవుని నిబంధను తేటపరుస్తుంది. పౌలు పని యొక్క ఫలితము ఈ పత్రికంతటిలో క్రైస్తవ వేదాంతమును మనముందుంచుతుంది; వీటిలో కొన్నిటి మూలాలు అబ్రాహాముతో గల దేవుని నిబంధనలో ఉన్నాయి. ఈ పత్రిక వ్రాయబడుచున్న సమయంలో సంఘమునందు ప్రేమపూర్వక సహవాసము స్థాపింపబడి కొనసాగేటట్లు సహాయము చేయడానికి ఇది ఉపయోగపడింది. పన్నెండవ అధ్యాయములో ఆరోగ్యకర సహవాసమునకై నీతి సూత్రము మనముందుంచబడుతుంది.

శరీర సంబంధమైన ఇశ్రాయేలీయుల రక్షణ కొరకైన తన ఆసక్తిని గూర్చి మాట్లాడుచూ పౌలు పదవ అధ్యాయాన్ని ప్రారంభిస్తాడు. తొమ్మిదవ అధ్యాయము నుండి మన మనస్సులో ఉంచుకోవాల్సిన సంగతులేవనగా:

ఎ. ఇశ్రాయేలు అనగా శరీరసంబంధమైన ఇశ్రాయేలుగా అర్థమివ్వవచ్చు మరియు ఇశ్రాయేలు అనగా వాగ్దానసంబంధులైన పిల్లలని అర్థమివ్వవచ్చు (9:8). తర్వాత దేవుని కరుణా పాత్ర ఘటములు మహిమ కొరకై ముందుగా సిద్ధపరచబడెను.

బి. దేవుడు సర్వాధికారి. మానవాళితో మరియు మానవాళి కొరకైన ఆయన పని "పొందగోరు వానివలననైనను, ప్రయాసపడువానివలననైనను కాదు గాని, కరుణించు దేవుని వలననే అగును" (రోమా 9:16).

సి. పరిపక్వత గల ప్రజలందరూ దేవుని ఉగ్రతకు గాని దేవుని కరుణకు గాని పాత్రులై యుంటారని దేవుడు ముందుగానే నియమించాడు (9:22,23). పరిపక్వత గల ప్రజలందరూ తాము ఇప్పుడున్న పరిస్థితి వారి చేతనే ఎన్నుకోబడింది. వారు భౌతికంగా మరణించక ముందు వారు గనుక ఎన్నుకుంటే వారొక మార్పును తయారు చేయగలరు. మన సృష్టికర్త ద్వారా మానవాళి ఎన్నుకునే అవకాశమును పొందుకున్నారు

డి. కేవలం శరీర సంబంధమైన పుట్టుకతో మాత్రమే తమ్మును తాము గుర్తించుకొను ఇశ్రాయేలు క్రీస్తు లోకంలోనికి రాకముందు దేవుని నీతిదానమును పొందలేదు మరియు క్రీస్తు వచ్చిన తర్వాత కూడా పొందలేదు. వారు "అడ్డురాయి" తగిలి తొట్రుపడ్డారు (రోమా 9:33). నీతి దానము లేకుండా రక్షణ సాధ్యం కాదు.

## పాఠము

"విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు" (రోమా 10:4). "నిత్య జీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము" అని మనం తిరిగి జ్ఞాపకం చేసుకోవచ్చు (రోమా 5:21). మరొక మాటలో, పౌలు ఇక్కడ చెప్పిన సంగతిని గలతీయులకు కూడా చెప్పాడు. "ధర్మశాస్త్రము దేవుని వాగ్దానములకు విరోధమైనదా? అట్లనరాదు. జీవింపచేయు శక్తి గల ధర్మశాస్త్రము ఇయ్యబడియున్నయెడల వాస్తవముగా నీతి ధర్మశాస్త్ర మూలముగానే కలుగును" (గలతీ. 3:21). మనం అర్థంచేసుకొనేది ఏమిటంటే, ఒక వ్యక్తి దేవుని నీతి దానమును సంపాదించడం ద్వారా అతని రక్షణకు మార్గం ప్రారంభమవుతుంది.

ఇప్పుడు, వాగ్దానం చేయబడిన క్రీస్తు యేసేనని ఒక వ్యక్తి విశ్వసించుటను బట్టి ఈ దానము లభిస్తుంది. ఇది దేవునితో ఉండే మన అంతిమ నివాసాన్ని నిశ్చయము చేయదు. ఇది మనకు దేవునితో సమాధానమునిస్తుంది. అప్పుడు మనం దేవుని నీతికి దాసులమవుతాము మరియు ఇది మనల్ని పరిశుద్ధపరచు త్రోవలో ఉంచుతుంది. మన పవిత్రత అనేది నిత్యజీవానికి మార్గము (రోమా 6:19-23). చాలా మంది యూదులు రక్షణ కోసం ధర్మశాస్త్రాన్ని పట్టుకోవడాన్ని బట్టి క్రీస్తు వలన తొట్రుపడ్డారు. సాధారణంగా, మన కాలంలో యూదులమని గుర్తింపచేసుకొనేవారు ఇప్పటికీ తొట్రిల్లుచున్న స్థితిలోనే ఉన్నారు.

దేవుని రాజ్యాన్ని గూర్చి మరియు దానియందలి మానవుని స్థలమును గూర్చి క్రీస్తు మనకు బోధించాడు. అలాగే ఆయన తన చేతిలోను మరియు తన తండ్రి రాజ్యంలోను ఉన్న నాణ్యమైన జీవితాన్ని గూర్చి కూడా మనకు బోధించాడు (ఎఫెసీ. 5:1-14). నజరేయుడైన యేసుగా ఉన్న క్రీస్తు ప్రజలందరి పాపముల నిమిత్తము మరణించాడు. **పాప పరిహారార్థ బలియైన** క్రీస్తు మరణమునందు విశ్వసించు వారందరికి ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి దానమునకు యేసు మూలాధారమైయున్నాడు. ఇశ్రాయేలీయుల రక్షణను గూర్చి పౌలు కలిగియున్న ఆసక్తి ఎందుకు న్యాయమైనదో మనం అర్థం చేసుకొనగలము.

నీతి నిమిత్తం ధర్మశాస్త్రమునకు సమాప్తియైన యేసునొద్ద వారు తొట్రిల్లారు. వాస్తవానికి, వారైనా గాని ఎవరైనా గాని యేసునందు నమ్మకముంచని వారు క్రీస్తు నందు విశ్వాసముంచలేరు; కాబట్టి, వారికి నీతిదానము లేదు మరియు దేవునితో సమాధానము లేదు. దీనంతటి అర్థం ఏమిటంటే, పౌలు ఈ పత్రికను వ్రాసిన సమయంలో, యేసునందు నమ్మకముంచని తనతోటియూదులందరూ "నాశనమునకు సిద్ధపరచబడిన దేవుని ఉగ్రతా పాత్రఘటములై" యున్నారు.

ఐదవ వచనము నుండి పదవ వచనము వరకు యేసుక్రీస్తునందు విశ్వాసము కలిగియున్న ఒక క్రైస్తవుని ప్రస్తుత జీవితం ఎంతటి ప్రభావవంతమైనదో పౌలు తన పాఠకులకు తేటపరచుచున్నాడు. ఈ పాఠంలో ఇంతకు ముందే చెప్పబడిన సంగతిని మన మనస్సులో తప్పక కలిగియుండాలి. మన పాపాపరిహారార్థ బలియైన యేసుక్రీస్తు నందుండే మన విశ్వాసము మీద ఆధారపడి దేవుని నీతి దానము మన రక్షణకు ప్రారంభమగుతుంది.

**మొదటి సంగతి.** ధర్మశాస్త్రాన్ని ఆధారం చేసుకున్న నీతికి మరియు విశ్వాసాన్ని ఆధారంచేసుకున్న నీతికి మధ్య గల గొప్ప వ్యత్యాసాన్ని పౌలు బయలుపరుస్తున్నాడు. ధర్మశాస్త్రాన్ని ఆధారం చేసుకున్న నీతి "ధర్మశాస్త్రమూలముగా నీతిని నెరవేర్చువాడు దాని వలననే జీవించును" అని మోషే చెప్పినట్లు ఉంటుంది (రోమా 10:5). విశ్వాసము లేకుండా ధర్మశాస్త్రాన్ని బట్టి జీవించే ప్రజలు వారి తెలివి (cognitive) మరియు ప్రవర్తనా (behavioral) అభ్యాస ప్రక్రియల చేత నియంత్రించబడే జీవితాన్ని జీవిస్తారు. మరొక మాటలో, వారు ఒక ఆజ్ఞను విని అర్థంచేసుకొని దానిని చేస్తారు. వారి విశ్వాసము తప్పక ధర్మశాస్త్రపు విధులననుసరించినదైయుండాలి. ఈ సందర్భంలో వారి ప్రవర్తన యందు మంచి అలవాట్లు మరియు మంచి పద్ధతులు ఉండవచ్చు.

ధర్మశాస్త్రముతో గాని ధర్మశాస్త్రపు విధులతో గాని ఏ తప్పిదము లేదు. ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చు నిమిత్తము ఒక వ్యక్తి తాను అభ్యాసము చేయువాటి యొక్క ఫలితమునందు తప్పక విశ్వాసముంచాలి. ఒక వ్యక్తి యొక్క మూడు అభ్యాసనా పద్ధతులన్నియు ధర్మశాస్త్రము కోరుకొను పద్ధతులలో చేర్చబడ్డాయి. ఇది పూర్తిగా వ్యక్తికి సంబంధించినది (రోమా 2:28,29). కొంతమంది అన్యులు, అలాగే కొంత మంది యూదులు కూడా వాస్తవానికి ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చారు (రోమా 2:12-16, 26). దేవుని ప్రజలచేత ధర్మశాస్త్రపు విధులు నెరవేర్చబడాలని యేసు చాలా ఆసక్తి కలిగియుండెను (మత్తయి 5:17). ఒక వ్యక్తి ధర్మశాస్త్రము క్రింద జీవించు నప్పుడు ఈ సాధించే పని పూర్తిగా నెరవేర్చబడలేదు (రోమా 8:3,4). ప్రతిఫలంగా, దేవుడు తన ప్రజల్ని ధర్మశాస్త్రము నుండి విడిపించాడు గనుక మనం దాని యొక్క విధులను నెరవేర్చగలము.

మోషే ధర్మశాస్త్రపు విధులు ఏమిటి? దేవుని బిడ్డలు ఆయన నీతిని అభ్యాసము చేయుటయే (రోమా 1:17). ఒక క్రైస్తవుడు దేవుని నీతి దానముతో విశ్వాసము ద్వారా జీవితాన్ని కొనసాగించినప్పుడు ఇది జరుగుతుంది. విశ్వాసమూలముగా జీవించుట అంటే అతడు లేదా ఆమె దేవుని నీతికి దాసులైయున్నారని అర్థం (రోమా 6:19). ఒక క్రైస్తవుని అభ్యాసము దేవుని నీతియే (1 యోహాను 3:7).

క్రియలచేత నీతిని సంపాదించిన యూదులు ధర్మశాస్త్రపు విధులను గూర్చి ఆసక్తిగల వారు కారు. వారు భావావేశ అభ్యాసనాపద్ధతి లేకుండా వారి తెలివితోను మరియు ప్రవర్తనతోను పనిచేయు చర్యలను కలిగియున్నారు. వారు తమ హృదయాలను దానిలో పెట్టలేదు. వారు దేవుని నీతిని సంపాదించే ప్రయత్నంలో నేర్చుకోవడం మరియు చేయడం అనే పద్ధతి మాత్రమే ఉంది. వారు తాము భావించే ప్రక్రియను (భావావేశ) వదిలివేసినందున, వారి ప్రవర్తన ఆజ్ఞను నెరవేర్చలేదు. ఉదాహరణకు, ప్రజలు తమ తల్లిదండ్రులను సన్మానించమని మోషే ధర్మశాస్త్రము ఆజ్ఞాపిస్తుంది. పరిసయ్యులు మరియు శాస్త్రులు ఈ ఆజ్ఞను గూర్చిన తెలివిని కలిగియున్నారని యేసు తెలియజేసాడు. అయిననూ, ఈ ఆజ్ఞను ఆచరించుట వలన వచ్చే ఫలితమునందు వారు విశ్వాసము లేకుండా జీవించుటను బట్టి వారి అభ్యాసము గుర్తును కోల్పోయెను (మత్తయి 15:1-6).

**రెండవ సంగతి.** విశ్వాసమూలమైన నీతి దాని స్వంత స్వరాన్ని కలిగియుంది. "అదేమని చెప్పుచున్నది? - వాక్యము నీ యొద్దను, నీ నోటను నీ హృదయములోను ఉన్నది" (రోమా 10:8). ధర్మశాస్త్రాన్ని ఆధారం చేసుకొన్న నీతికి మరియు విశ్వాసాన్ని ఆధారం చేసుకొన్న నీతికి మధ్య ఉన్న తేడాను మనం అర్థం చేసుకోవడానికి, విశ్వాసము అనునది మన హృదయాలలో వసించునని గ్రహించాలి. పెద్ద తేడా ఏమిటంటే మన హృదయాలలోనికి దేవుని వాక్యము వెళ్లిందా లేదా అనునదే. అది అక్షర రూపం నుండి మారిందా? అది మనస్సులో నుండి మన హృదయాలలోనికి వెళ్లిందా? ప్రతి క్రైస్తవుడు తనకు తానుగా జవాబు చెప్పుకోవలసిన ప్రశ్నలు ఇవి. మనల్ని మనం పరిశీలించుకోటానికి ఉండే సామర్థ్యాన్ని దేవుడు మనలో సృజించాడు (2 కొరింథీ. 13:5). దేవుని యొక్క ప్రతి వాక్కు మరియు ప్రతి ఆజ్ఞ విశ్వాసము చేత అంగీకరించబడాలి. చాలా మతాల వారు మతాచారమును విస్తృతముగా వృద్ధి చేస్తారు. ఆజ్ఞ ఉన్నది కాబట్టి చేయుము అనే

విషయాలను బోధిస్తారు. మోషే కాలములోనైనా దేవుడు ఆచారములను ఎన్నడూ వారిపై మోపలేదు. మోషే, ధర్మశాస్త్రాన్ని పొందు కొన్న తర్వాత అతడు విశ్వాసమూలమున నడిచాడు మరియు ఇశ్రాయులీయులను కూడా అలాగే చేయుమని బోధించాడు (హెబ్రీ. 11:24, 39).

దేవుడు ఏమి చెప్పాడో అనే దానిని గూర్చి మనం ఎలా భావిస్తున్నామో ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్నాము. మానవాళి నేర్చుకోవడాని ఇది ఒక ప్రక్రియ. మనం విశ్వాసమును ఏదో ఆఫ్ చేసి ఆన్ చేయము, ఇది ఎప్పుడు నేర్చుకొను ప్రక్రియ. అయినప్పటికిని, నేర్చుకొను భావావేశ ప్రక్రియ తెలివితో లేదా మనస్సుతో నేర్చుకొను ప్రక్రియలను తప్పక అనుసరించాలి. దేవుని వాక్యము నుండి ఒక నిర్దిష్టమైన వర్తమానమును వినుట వలన విశ్వాసము కలుగును (రోమా 10:17). ఒక వర్తమానము వినబడింది. మనం దానిని ప్రక్రియ చేస్తాము. అంటే మనం ప్రశ్నిస్తాం, "అదేమి చెప్తుంది? నాకిప్పటికే తెలిసిన దానికి అది ఎలా సరిపోతుంది? ఇది నమ్మతగిన సత్యమేనా?" చివరిగా, దానిని ఒక సత్యమువలె అంగీకరించడానికి ఒక నిర్ణయము తీసుకోబడుతుంది.

విశ్వాసము ఫలితమైయుండాలంటే నేర్చుకొను ప్రక్రియలో మనం సత్యమువలె స్వీకరించు వర్తమానములు మన మనస్సునందు తప్పకుండా భావావేశంతో లేదా భావించు స్థితితో నేర్చుకొనునవైయుండాలి. ఆ ప్రక్రియ ఇలా ఉంటుంది, "దానిని చెప్పిన వ్యక్తిని నేను నమ్మవచ్చా? వారు నాకు వాగ్దానము చేస్తున్న వాటిని చేయడానికి వారు శక్తిమంతులేనా (రోమా 4:20, 21)? ప్రయోజనం ఏమిటి? ఇది నా స్వాభావిక అవసరతలలో వేటిని సంతృప్తిపరస్తుంది లేదా వేటికి సంతృప్తి నిరీక్షణను ఇస్తుంది?" ఇప్పుడు పెద్ద నిర్ణయము ముందుకొస్తుంది; వారు ప్రకటిస్తున్న ఈ వాక్యానికి నా జీవితాన్ని అప్పగించుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానా? ఒక వేళ అయితే, అప్పుడు నేను విన్న వర్తమానాన్ని నాలో అంతర్గతం చేసుకొనియున్నాను. దీని అర్థమేమిటంటే "విశ్వాసము" నా యొక్క విశ్వాసముగా మారింది (యూదా 3). మనం ఈ సంగతిని వాస్తవంగా గ్రహించాలి. క్రియల ద్వారా దేవుని నీతిని వెదకుట మరియు విశ్వాసం ద్వారా దేవుని నీతిని వెదకుట మధ్య విభజించు అంచు ఇదే. దేవుని కృపను క్రియల చేత వెదకడం క్రైస్తవులకు క్రొత్తేమి కాదు.

"దేవుని నోట" నుండి వచ్చు ప్రతి మాటను గూర్చి అతడు లేదా ఆమె ఎలా భావిస్తున్నారనే దానితో ఒక క్రైస్తవుని విశ్వాసము కలిగియుంటుంది (మత్తయి 4:4). యేసునందు మనకు విశ్వాసమున్నదని చెప్పడమనేది ఆయన బోధించిన సువార్త అంతటిలోను మనం విశ్వాసమును కలిగియున్నామనియు విశ్వాసముగలవారికి ఆయన సాధ్యపరచిన కృపలయందు విశ్వాసమును కలిగియున్నామనియు చెప్పడమే. మన విశ్వాసములో సిలువ ఉంటుంది; అయిననూ, ఇది యేసు బోధించిన సత్యమంతటిని కలిగియుంటుంది. ప్రకటించబడిన వాక్యము మన విశ్వాసమునకు పర్యాయపదంగా మారుతుంది (రోమా 10:8). మరొక దానిని గూర్చి మనం మాట్లాడుకుండా ఒక దానిని గూర్చి మనం మాట్లాడలేము. వాస్తవానికి, ఈ ఆలోచనను ఒక అడుగు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరమున్నది. క్రైస్తవుని విశ్వాసానికి నిజమైన మరియు లోతైన ఆధారం కేవలం దేవుని సువార్త మరియు యేసు సువార్త మాత్రమే కాదు. కాని నిజమైన లోతైన ఆధారము ఏమిటంటే దేవుడు మరియు యేసు వాగ్దానం చేసిన వాటిని చేయ శక్తిమంతులు. మన విశ్వాసము దేవుని యొక్క దైవత్వము నందు ఉన్నది. దైవత్వమంతయు క్రీస్తునందున్నది (కొలొస్స. 2:9). యేసు క్రీస్తునందు విశ్వాసము కలిగియుండుట వలన ఫలితమేమిటంటే, "మహిమ నిరీక్షణయై మీ యందున్న క్రీస్తు." కొలొస్స. 1:27.

**మూడవ సంగతి.** క్రైస్తవులు విశ్వాసమునకు విధేయులు (రోమా 1:5). "ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును; ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకను గ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము" (1 యోహాను 3:24). మన విశ్వాసానికి విధేయులమైయుండటమనేది ఒక క్రైస్తవుడు నేర్చుకొను ప్రక్రియలో చివరి మెట్టు. ఇది నేర్చుకొనే ప్రవర్తనా ప్రక్రియ. తెలివితోను మరియు భావావేశముతోను మనం నేర్చుకొను వాటిని అంతర్గతము చేసుకుంటాము. మనం యేసు సువార్తను విన్నాము. మనం దానిని మన మనస్సులోనికి తీసుకున్నాము (తెలివితో నేర్చుకోవడం- cognitive). దానిని మనహృదయంలోనికి స్వీకరించాము (హృదయముతో నేర్చుకోవడం- affective). ఒకని అలవాట్లు అతడు లేదా ఆమె మనస్సులో మరియు హృదయంలో ఏమేమి అంతర్గతము చేయబడియున్నవో వాటి నుండి వస్తాయి.

యాకోబు చెప్పాడు, "నేను నాక్రియల చేత నా విశ్వాసము నీకు కనుపరతును..." (యాకోబు 2:18). అబ్రాహాము యొక్క విశ్వాసము మరియు క్రియలు కలిసి పనిచేయు చుండెను మరియు ఇదే అతని విశ్వాసాన్ని సంపూర్తి చేసింది (యాకోబు 2:22). మరొక మాటలో, అతని "సంపూర్ణత" యొక్క గుర్తింపులో విశ్వాసము ఒక భాగంగా మారింది-అంటే పటిష్టపరచబడిన వ్యక్తి. యేసు చెప్పాడు, "కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును" (మత్తయి 7:24). యేసు కొండమీద ప్రసంగంలో బోధించిన జీవిత సూత్రాలను అంతర్గతం చేసుకొనుటను బట్టి అలవాట్లు, అభ్యాసములు రూపొందించుకొన్న ప్రజలను గూర్చి యేసు మాట్లాడుచున్నాడు. విశ్వాసము ద్వారా కృప చేత దేవుని నీతి దానమును పొందుకొన్న క్రైస్తవుల విశ్వాస మూలమున జరిగే "దేవుని నీతి" అభ్యాసము ఇదే.

మన ఆత్మల రక్షణకు సంబంధించిన తొమ్మిదవ వచనంలో ఉన్న "విశ్వసించిన యెడల" అను పదాన్ని మనం ఏ మాత్రం మరచిపోకూడదు. విధేయత వలన సంపూర్తి చేయబడే విశ్వాసమును గూర్చి యాకోబు మాట్లాడెను, అలాగే అతడు మృతమైన మరియు వ్యర్థమైన విశ్వాసమును గూర్చియు మాట్లాడెను (యాకోబు 2:17, 20). మన పాఠము కొరకైన వాక్య భాగమునందు, ఒక క్రైస్తవుని విశ్వాసముండు చోటును పౌలు స్థాపించాడు. ఇది హృదయమందున్నది; కాబట్టి, మన స్వంత వ్యక్తిగత జీవితాన్ని గూర్చి మనం ఎలా భావిస్తామో; ప్రజలను గూర్చి మనమెలా భావిస్తామో; దేవుని గూర్చి మనమెలా భావిస్తామో అనే దానికి క్రీస్తు ప్రభువైయున్నాడు; మనం తీర్చే తీర్పులకు మరియు తీసుకొనే నిర్ణయాలకు ఆధారమైన మన "ప్రపంచ దృక్పథము"ను కలిగియున్న దానంతటికి ఆయన ప్రభువైయున్నాడు.

మనము విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడిన పాపులమైయున్నాము, అయిననూ, మాట్లాడటానికి మనమిప్పుడు సిద్ధంగా ఉన్నాము. ఈ ప్రస్తుత దుష్టకాలము నందు మన స్వరాన్ని మనం కనుగొనియున్నాము (గలతీ. 1:4). మనం క్రీస్తును బట్టి గాని ఆయన మాటలను బట్టిగాని సిగ్గుపడువారము కాము (లూకా 9:26, రోమా 10:10) యొక్క భావము ఏదో ఊరకనే ప్రజలు బాప్తిస్మమునకు ముందు చేసే ప్రకటన మాత్రమే కాదు. ఇది దైవత్వపు సహవాసముతో ఒక క్రైస్తవుని స్వరమైయున్నది. నిరీక్షణలేని వారికి అతని లేదా ఆమె నిరీక్షణను ప్రకటించాలని కోరు వ్యక్తి ఇతడే (1 పేతురు 3:13-16). "ఏలయనగా, ఆయనయందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది" (రోమా 10:11).

మన విశ్వాసము వ్యర్థమైనదిగాను మృతమైనదిగాను కాకుండా ఉంటే ప్రతి క్రైస్తవుడు క్రీస్తును గూర్చి ఎవరో ఒకరితో మాట్లాడుగలరు. అది సత్యమవ్వాలనే దానిని దేవుడు నిషేధించాడు. అయిననూ, అలాగుండినట్లయితే మనం రక్షించబడలేదని మనం గుర్తించాల్సిన అవసరమున్నది. శరీర సంబంధంగా పౌలు రక్తసంబంధులైన వారున్న స్థితిలోనే మనము ఉన్నాము. క్రైస్తవులు ఎప్పటికప్పుడు తమ్మును తాము పరీక్ష చేసుకుంటారు. ఇది మన ప్రార్థనా జీవితాలలో ఒక భాగమైయున్నది. ప్రస్తుతము మనము రక్షణను కలిగియున్నామో లేదో నిర్ధారించుకొనుటకు పరీక్షించుకోవాల్సిన అవసరమున్నది. రోమా పత్రిక పదవ అధ్యాయము, పదవ వచనం మనం దేని కోసం చూడాలో స్పష్టంగా చెప్తుంది: యేసులో మన హృదయములనందలి విశ్వాసము మనకు నీతివంతమైన జీవితాన్ని ఇస్తుంది (రోమా 5:18). ఈవిశ్వాసము గనుక ఎప్పటికప్పుడు యేసును లోకం యెదుట ఒప్పుకొంటున్నట్లయితే, ఇతర విషయాలన్నియు సరియైనవిగా ఉండి, మనం రక్షించబడ్డామని మనకు తెలుస్తుంది. ప్రాథమికంగా రక్షణ అంటే మనము సురక్షితముగా నుండటమే. మన "భద్రతావల" మన విశ్వాసమే, కాని అనేక మంది అబద్ధ బోధకులు ప్రకటిస్తున్నట్లుగా విశ్వాసమొక్కటే వలను అను గ్రహించదు (యాకోబు 2:24).

దేవునికి స్తుతులు, "ఎందుకనగా యూదుడని గ్రీసు దేశస్తుడని బేధము లేదు, ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి, తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు. ప్రభువు నామమును ప్రార్థన చేయు వాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:13).

## చర్చ కోసం ప్రశ్నలు

1. తొమ్మిదవ అధ్యాయము నుండి పదకొండవ అధ్యాయము వరకు ఉన్న వాక్యభాగము ఎలా దృష్టించబడి చదవబడాలి?
2. క్రైస్తవ్యము యొక్క కొన్ని మూలాలను కనుగొనడానికి పాతనిబంధనలో మనం ఏ మేరకు వెనక్కి వెళ్లాలి?
3. రోమా పత్రిక పదవ అధ్యాయాన్ని వ్రాయుటలో పౌలు యొక్క ముఖ్యమైన ఆసక్తి ఏమిటి?
4. మనం పదవ అధ్యాయాన్ని చదువుచుండగా తొమ్మిదవ అధ్యాయమునుండి మనం జ్ఞాపకం చేసుకోవాల్సిన వాటిని గూర్చి సంక్షిప్తంగా తెలియజేయుము.
5. నీతి మరియు జీవము అనునవి ఏ విధంగా పర్యాయపదాలుగా ఉన్నాయో వివరించుము.
6. పౌలు యొక్క తోటి ప్రజలనేక మందిని గూర్చి అతడు ఆసక్తి కలిగియుండడమనేది ఎందుకు సరియైనది?
7. ధర్మశాస్త్రపు విధులు అనగా ఏమిటో వివరించుము.
8. దేవుని నీతి మరియు ధర్మశాస్త్రపు విధుల మధ్య ఉన్న సంబంధము ఏమిటి?
9. ఈ పాఠములో వివరించబడినట్లుగా నేర్చుకొను మూడు ప్రక్రియలను పేర్కొనుము. మన వాక్యభాగమునందున్న పౌలు ఆలోచనను అనుసరించు నిమిత్తము ఈ ప్రక్రియలను గ్రహించడం ఎందుకని చాలా ప్రాముఖ్యము?
10. ఒక క్రైస్తవుని హృదయము మరియు విశ్వాసము మధ్య గల సంబంధము ఏమిటి?
11. ఈ లోకంలో విశ్వాసమూలమైన నీతి ఎలా వివేకమైన శబ్దాన్ని వినిపించును?
12. రోమా పత్రిక పదవ అధ్యాయము, పదవ వచనము నీతిమంతునిగా మరియు పరిశుద్ధునిగా తీర్చబడు సిద్ధాంతములకు ఎలా సంబంధించినదైయున్నది?
13. దేవుని వాక్యానికి సంబంధించి ఒక క్రైస్తవుని విశ్వాసము ఏమి కలిగియుంటుంది.?
14. క్రీస్తు సువార్త యందలి విశ్వాసము మరియు "నీలో వున్న క్రీస్తు" మధ్య గల సంబంధాన్ని తెలియజేయుము.
15. "విశ్వాస వాక్కు"ను కనుగొనుట ఎలా అనే చర్చలోనికి సువార్తీకరణ ఏ విధంగా ప్రవేశిస్తుంది?